www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 24 ఆగస్టు 2024
5
చిత్తూరు

గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం: కలెక్టర్

- జిల్లా వ్యాప్తంగా 700 గ్రామసభల నిర్వహణ
- రూ.91.30 కోట్లతో 1407 పనులకు గ్రామసభల్లో ఆమోదం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

గ్రామాల సమగ్రాభివృద్ధి, స్వయం సమృద్ధే ధ్యేయంగా రాష్ట్ర గ్రామసభల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి గ్రామంలో చేపట్టాల్సిన పనుల గుర్తింపు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 23న 13,326 గ్రామపంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించాలని నిర్ణయించడంలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లాలో 700 గ్రామ సభలు జరిగాయి. జిల్లాలో రూ.91.30 కోట్లతో 1407 పనులకు గ్రామ సభల్లో ఆమోదం తెలపడం జరిగిందని దీనితో పాటు ఉపాధి హామీ పథకం కింద గుర్తించిన పనులకు ఆమోదం తెలపడం జరుగుతుందని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గ్రామసభలలో ఉపాధి హామీ కూలీల హక్కులు, రాజీలేని అంశాలు, ఉపాధి హామీలో చేపట్టే పనులు, సామాజిక తనిఖీ ప్రాముఖ్యత తదితర విషయాల పట్ల గ్రామీణులకు అవగాహన కల్పించి, తద్వారా నాణ్యమైన పనుల ప్రణాళికలను రూపొందించడం జరిగింది. గ్రామ సభలలో భాగంగా మరుగుదొడ్లు, విద్యుత్, కుళాయి, వంటగ్యాస్ కనెక్షన్లు, మురుగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, సిమెంటు రహదారులు, గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, మండల కేంద్రాలకు లింక్ రోడ్లు, ఇంకుడు గుంతలు, పంట కుంటల నిర్మాణం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ అభివృద్ధికి సదుపాయాలు, పశువుల పెంపకం, షెడ్ల నిర్మాణానికి సహకారం, జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించాలంటే పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామ పంచాయతీలు అత్యంత కీలకం. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ ప్రణాళికలు తయారుచేసి వాటిని అమలు పరిచినప్పుడే గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతాయి. స్వర్ణ గ్రామపంచాయతీ అమలులో భాగంగా గృహ అవసరాల కల్పనలో భాగంగా విద్యుత్ కనెక్షన్, కుళాయి ఏర్పాటు, మరుగుదొడ్డి సదుపాయం, ఎల్‌పిజి గ్యాస్ సదుపాయాలను గ్రామ పంచాయతీలోని అన్ని కుటుంబాలకు అందించాలి. సాధారణ సదుపాయాల మెరుగుదలలో భాగంగా నీటి సరఫరా పథకం, డ్రైనేజ్ సదుపాయం, ద్రవ వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి సేవలను అందించాలి. మెరుగైన అనుసంధాన రోడ్లలో భాగంగా ప్రతి గ్రామం నుంచి మార్కెట్, పట్టణాలకు వెళ్లేందుకు గ్రామ పంచాయతీ, పంచాయతీ రాజ్ లింక్ రోడ్లు నిర్మాణం, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సుస్థిర గ్రామీణ జీవన పరిస్థితులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు, నీటి సంరక్షణ పనులు, పండ్ల తోటలు, మల్బరీ తోటలను అభివృద్ధి, అలాగే పశువుల షెడ్లు నిర్మాణం తదితర అంశాలపై గ్రామ సభలలో చర్చించడం జరిగింది.

చిత్తూరులో..

జిల్లాలో నేడు జరిగిన గ్రామ సభలలో భాగంగా..లి

- కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండల పరిధిలో పిబి వాడలో, కుప్పం రూరల్ పైపాళ్యం, వెండుగం పల్లి గ్రామ సభలలో ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.
- చిత్తూరు నియోజక వర్గానికి సంబంధించి తుమ్మిందపాళెం (చిత్తూరు రూరల్), గుడిపాల మండలం ఏఎల్ పురం, బసవపల్లి గ్రామ సభలలో చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ పాల్గొన్నారు.
- జి డి నెల్లూరు నియోజకవర్గం ఎస్ఆర్.పురం ముడికుప్పం, కార్వేటి నగరం గ్రామసభలలో జి డి నెల్లూరు శాసన సభ్యులు డాక్టర్ థామస్ పాల్గొన్నారు.
- పూతలపట్టు నియోజకవర్గానికి సంబంధించి తవణంపల్లి మండలం కాణిపాకపట్నం, బంగారుపాళ్యం మండలం నలగాంపల్లి గ్రామసభలలో పూతలపట్టు శాసన సభ్యులు కె.మురళి మోహన్ పాల్గొన్నారు.
- పలమనేరు నియోజకవర్గానికి సంబంధించి వి.కోట మండలం, బొడిగుట్లపల్లి పంచాయితీ గ్రామ సభలలో పలమనేరు శాసన సభ్యులు ఎన్.అమరనాథ్ రెడ్డి పాల్గొన్నారు.
- నగరి నియోజకవర్గానికి సంబంధించి తిరుపతి జిల్లా వడమాల పేట గ్రామ పంచాయతీ, పుత్తూరు రూరల్ మండలం, గోపాలకృష్ణా పురం గ్రామసభలలో నగరి శాసన సభ్యులు గాలి భానుప్రకాశ్ పాల్గొన్నారు. డ్వామా పిడి ఎన్.రాజశేఖర్ పెద్ద కాల్వ పంచాయతీ, గంగాధర నెల్లూరు మండలం నందు, ముత్తుకూరు పంచాయతీ, చిత్తూరు మండలం బండపల్లె పంచాయతీ, పూతలపట్టు మండలంలో పాల్గొని ఉపాధి హామీ పథకంలో జరుగుతున్నటువంటి పనులను గురించి వివరించడం జరిగింది. జిల్లాలో జరిగిన గ్రామ సభలకు ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రెటరీ, సర్పంచ్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావడం జరిగింది.

రామకుప్పం: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర నేత మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని 23 పంచాయతీల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామసభలో పాల్గొని ఉపాధి హామీ పనులను రైతులకు వివరించారు. ఎంపీడీఓ ఈశ్వరయ్య, ఏపిఓ రవికుమార్ పాల్గొన్నారు.

కుప్పం రూరల్ : మండల పరిధిలోని పైపాళ్యం, వసనాడు, మల్లానూరు, టి సదమూరు, మోట్లచేను గ్రామాలలో గ్రామ సభల్లో తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం పాల్గొన్నారు.

విజయపురంలో..

బైరెడ్డిపల్లి: మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, ఏపీవో హరినాథ్ ఆధ్వర్యంలో నిర్వమించారు. ఉపాధి హామీ కూలీల హక్కులు, రాజీలేని అంశాలు, ఉపాధి హామీలో చేపట్టే పనులు, సామాజిక తనిఖీ ప్రాముఖ్యత పట్ల గ్రామీణులకు అవగాహన కల్పించి తద్వారా నాణ్యమైన పనుల ప్రణాళికలను రూపొందించడం జరిగిందన్నారు.

పలమనేరు: మండలంలోని పెంగరగుంట పంచాయతీ కేంద్రంలో ఇన్చార్జి ఎంపీడీవో రాజేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ భువనేశ్వరి, టిడిపి నాయకులు నాగరాజు రెడ్డి, సిపిఎం జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా పాల్గొన్నారు

వీ.కోట: గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం ద్వారానే స్థానిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మండలం పరిధిలోని బోడి గుట్లపల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురంలో..

తవణంపల్లి: మండలంలోని మాధవరం గ్రామపంచాయతీలో రైతులకు, ఉపాధి హామీ కూలీలకు జాతీయ ఉపాధి హామీ పథకం నుండి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఏఈ ఈ ఈశ్వర్ తెలియజేశారు. మాధవరం సర్పంచ్ సీతమ్మ, పంచాయతీ కార్యదర్శి ఎస్.రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ కే.మురగేషన్ పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండలంలోని 32 పంచాయితీలలో గ్రామసభలు నిర్వహించినట్లు ఇంచార్జ్ ఎంపీడీవో రాఘవేంద్ర రాజు తెలిపారు. గ్రామ సభ ద్వారా గ్రామాభివృద్ధికి అందరూ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. పాతపాల్యం పంచాయతీలో సర్పంచ్ కృష్ణమ నాయుడు, ఏపీవో శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ లోకనాథం, సెక్రటరీ కుమార్ పాల్గొన్నారు. తూగుండ్రం పంచాయతీలో సర్పంచ్ శ్రీ బాబు, ఎంపీటీసీ వాణిశ్రీ కేశవులు, మాజీ సర్పంచ్ నియాజ్‌అలి పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: గ్రామంలోని సమస్యలను పరిష్కరించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగిందని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు . మండలంలోని ముద్దికుప్పం గ్రామపంచాయతీ ముద్దిగుప్పం గ్రామంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ గిరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎంపీడీవో మోహన మురళి, తహశీల్దార్ అమర్నాథ్, ఏపీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి కోదండరామిరెడ్డి సర్పంచులు పాల్గొన్నారు.

విజయపురం: మండలంలో ఆలపాకంలో జరిగిన గ్రామసభలో సీవో పి.గ్లోరీ, డీపీవో లక్ష్మి పాల్గొన్నారు. ఎంపీడీవో చంద్రమౌళి, ఏపిఎం బచిత, ఈవోపీఆర్ సురేంద్రకుమార్ పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని అన్ని పంచాయతీలలో శుక్రవారం గ్రామ సభలు సజావుగా నిర్వహించినట్లు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలియజేశారు.

వికోటలో..

వెదురుకుప్పం: మండలంలోని 25 పంచాయతీలలో ఆయా పంచాయతీల సర్పంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభలో నిర్వహించారు. మాంబేడు పంచాయితీలో ఈఓపిఆర్డి పురుషోత్తం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.

సోమల: మండలంలో 15 పంచాయతీలలో నిర్వహించిన గ్రామ సభలకు విశేష స్పందన లభించింది. ఆయా పంచాయతీ పరిధిలోని సచివాలయాల వద్ద ఏర్పాటుచేసిన గ్రామ సభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై పంచాయతీల పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పలు రకాల పనులు చూపిస్తూ అర్జీలను సమర్పించారు. గ్రామ సభలలో ఎంపీడీవో నారాయణ, ఈవో ఆర్డీ లక్ష్మీదేవి, ఏపీవో దినకర్ బాబు, ఏపీఎం శివ, పశువైద్యాధికారిని చందన ప్రియ పాల్గొన్నారు.

కార్వేటినగరం: మండలంలోని కొల్లగుంటలో ఎంపీడీవో లక్ష్మీపతి ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్యే థామస్ పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు చెంగ్రాయల్ యాదవ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు, వైస్ సర్పంచ్ సి.విజయ, స్పెషల్ ఆఫీసర్ త్రిశూల్ పాల్గొన్నారు.


సోమలలో..

శాంతిపురం : మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు నిర్వహించారు. రాళ్ళబూదుగూరులో నిర్వహించిన గ్రామ సభలో క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ఎస్ మని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కలుగుతుందని, ఇప్పటికే గ్రామంలో పలు పనులను కేటాయించమన్నారు.

బంగారు పాల్యం: పంచాయతీలలో స్థానిక సమస్యలను గుర్తించాలని ఏపిఎం మీరాబాయి అన్నారు. మండలంలోని గుంతూరు పంచాయతీలో సర్పంచ్ ద్రాక్షాయని ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు భాష్యం వంశీ చౌదరి, పంచాయతీ కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

సదుం: మండల పరిధిలో 18 గ్రామ పంచాయతీలలో శుక్రవారం గ్రామసభలు జరిగాయి. పంచాయతీల వారీగా ఎర్రగుంట్ల శ్రీనివాస్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రెడ్డీ ప్రసాద్ రెడ్డి,సేతు రామిరెడ్డి, రమేష్ రెడ్డి, అమర్నాథ్ గౌడ్, వెంకటరత్న, వసంత కుమార్, పవన్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

ఎలక్ట్రికల్ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

- విధులో చేరిన మూడు నెలలకే...
- అధికారుల తీరుపై అనుమానం
- ఎల్‌సి తీసుకున్నారా.. లేదా కూడా తెలీని పరిస్థితి

ప్రజాశక్తి- విజయపురం: విజయపురం మండలం పన్నూరులో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎలక్ట్రికల్ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకొంది. స్థానికుల తెలిపిన వివరాల మేరకు.. నగరి రూరల్ మండలం మిట్టపాలెం గ్రామానికి చెందిన వాసు (36) మూడు నెల క్రితం విద్యుత్ శాఖలో ఎలక్ట్రికల్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధుల్లో చేరారు. శుక్రవారం పన్నూరు గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో విద్యుత్ సమస్య రావడంతో ఏఈ, ఎల్ఎంతో పాటు కొంత మంది సిబ్బంది వెళ్లారు. ఎల్‌సీ తీసుకొన్న అధికారులు వాసును ఫోల్ ఎక్కించారు. విద్యుత్‌స్తంభం ఎక్కిన వెంటనే వాసుకు విద్యుత్ సరఫరా కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. దీంతో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే నగరి ప్రభుత్వం ఆసుపత్రి తరలించారు. డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

అనాథులైన భార్యబిడ్డలు

నగరి రూరల్ మండల మిట్టపల్లె గ్రామానికి చెందిన వాసుకి ఇరుగువాయి గ్రామానికి చెందిన గుండిమల్లితో నాలుగేళ్ల క్రితం పెళ్లి అయ్యింది. వీరికి ఇద్దరు మగ పిల్లలు. వాసు మృతి చెందడంతో వారి కుటుంబం వీధిన పడిందని గ్రామస్తులు, బంధువులు కన్నీరుమున్నీరవ్వుతున్నారు. ఉదయం చనిపోతే రాత్రి వరకు అధికారులు ఎలాంటి సమాధానం చెప్పలేదని, అధికారులు నిర్లక్ష్యం వల్లే వాసు చనిపోయాడని బంధువులు వాపోతున్నారు.

వీధులో చేరిన మూడు నెలకే..

వాసు ఎలక్ట్రికల్ ఫీల్డ్ అసిస్టెంట్ చేరి మూడు నెలలే అయింది. అయితే అనుభవం కలిగిన ఎల్ఎం, జేఎల్ఎం, గ్రామ సంచివాలయ లైన్‌మెన్ ఉండి కూడా వీధిలో చేరిన మూడు నెలలైన వాసును ఫోల్ ఎక్కించడం ఏమిటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏ శాఖలైనా కొత్తగా వీధుల్లో చేరితే వారికి అనుభవం వచ్చేంత వరకు కొంత శిక్షణ ఇవ్వాలి. కానీ ఇక్కడ విద్యుత్‌శాఖ అధికారులు తీరు చూస్తుంటే చిన్న ఉద్యోగులు ఎంత వేదిస్తున్నారో అర్థమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్దస్థాయి సిబ్బంది చిన్నస్థాయి సిబ్బంది ప్రాణాలతో చలగాటం ఆడుకోవడమే విధిగా ఉందని గుసగుసలాడుకొంటున్నారు.

ఒక్క రోజైన ఫోల్ ఎక్కవల్సిందేన్న ఏడీ..

వాసు మృతిపై నగరి ఏడీని వివరణ కోరగా విధుల్లో చేరిన మొదటి రోజు నుంచే ఫోల్ ఎక్కవల్సిందే అని చెప్పారు. అనుభవం కలిగిన ఎల్ఎం, జేఎల్ఎం ఉండి కూడా కొత్త చేరిన వారిని ఫోల్ ఎక్కిడం ఏమటని బంధువులు ప్రశ్నిస్తున్నారు. ఏడీ మొక్క సమాధానం చూస్తుంటే తన ఉద్యోగాన్ని కాపాడుకోవడం కోసం చూస్తున్నారే తప్పా, ఓ నిండు ప్రాణం బలికావడం చూడటం లేదని, బంధువులు విమర్శిస్తున్నారు.

హస్త కళలను ప్రోత్సహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఏ పీడీ తులసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: హస్తకళలను ప్రోత్సహించాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి తెలిపారు. శుక్రవారం చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుకన్య అధ్యక్షతన జిల్లా సమాఖ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా పిడి మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాలు స్థానికంగా ఉన్న వనరులను దృష్టిలో ఉంచుకొని హస్తకళల నైపుణ్యం ఉన్నవారు వివిధ రకాల వస్తువులు తయారు చేసే విధంగా చర్యలు చేపట్టారన్నారు. ప్రస్తుతం ఈ తరహా వస్తువులకు మంచి ఆదరణ ఉందన్నారు. టెంకాయ పీచుతో బొమ్మలు మ్యాట్లు వివిధ రకాల వస్తువులతో తయారు చేసే బుట్టలో బొమ్మలు, ఫ్లవర్ వాజులు తదితర వస్తువులు తయారు చేయవచ్చని, ఈ దిశగా సంఘంలోని సభ్యులు తమ పరిధిలో ఉన్న వనరులను సద్వినీ తీసుకొని ఈ తరహా వస్తువులు తయారుచేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. దీన్ని ప్రతి ఒక్క సభ్యురాలు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఉన్నతి ద్వారా 24 మందికి నిధులు మంజూరు అయ్యాయని అర్హత ఉన్న సభ్యురాలు దీన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక పురోభివృద్ధి సాధించాలన్నారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన లక్ పతిధి పథకాన్ని కూడా సంఘాలు ఉపయోగించుకుని ఆర్థిక అభివృద్ధి సాధించి అవకాశం ఉందన్నారు. పీఎం ఎఫ్ఎం ఈ, పీఎంఈజీపి రుణాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని, ఈ పథకాలు అన్ని వర్గాల వారికి అందించడం జరుగుతున్నారు. సమావేశంలో ఏపీఎంలు మధుసూదన్, అరుణ కుమారి, జిల్లా పతాధికారులు ప్రమీల ఉష పాల్గొన్నారు.

నూతన ఇసుక విధానం - 2024

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నూతన ఇసుక విధానంకు సంబంధించి ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టరు లేదా టిప్పర్ యజమానుదారులు, ఇసుక అవసర నిమిత్తం కొనుగోలు చేస్తున్న వినియోగదారుల నుండి అధిక ధరలను వసూలు చేసిన యెడల, మెయిల్ ఐడి chittoorsand75@gmail.comకి కానీ, లేదా టోల్ ఫ్రీ నెంబర్ 08572-299509కి కానీ ఫిర్యాదు చేయవలసినదిగా కలెక్టరు, జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్మన్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ప్రభావతి దేవి చిత్తూరు నగర పరిధిలోని సత్యన్నారాయణపురం అర్బన్ హెల్త్ సెంటర్ , వెంగళరావు కాలనీ సచివాలయం, కుమార నగరం ఏరియాలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది. ప్రజలకు ఇంటి లోపల, ఇంటి ఆవరణలో వుంటే నీటి తొట్లను, డ్రమ్ములను, కూలర్లు, రెఫ్రిజిరేటర్స్, పూలకుండీలు, పనికి పాత టైర్లు, టెంకాయ చిప్పలు, పగిలిన కుండ పెంకులు మొదలగు వాటిలో వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం శుభ్రపరచి ఆరబెట్టి నీళ్ళు నింపుకుని దోమలు నీటిపై నేరుగా వాలకుండా చూసుకోవాలన్నారు. మూతలు లేదా పలుచటి గుడ్డ చుట్టాలని దోమల లార్వాలను అరికట్టితేగాని డెంగీ, మలేరియా, చికున్ గున్యా మొదలగు జ్వరాలు రాకుండా చేయగలమని దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలన్నారు. సాయంత్రం వేళల్లో కిటికీలు, తలుపులు వేసుకోవాలని, వేపాకు పొగ వేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి అసిస్టెంట్ మలేరియా అధికారి రామచంద్రారెడ్డి , సబ్ యూనిట్ ఆఫీసర్స్ రామకృష్ణ, ఫీరూసాహెబ్, ఏఎన్ఎం శాంతి, సిఓ బాలసుందరం, ఆశా కార్యకర్త రాజేశ్వరి పాల్గొన్నారు.

వీకోట బైపాస్ అలైన్మెంట్ మార్పుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి- వీ కోట: వీకోటకు తూర్పు వైపు బైపాస్ రోడ్డు అలైన్మెంట్ మార్పులు అధికారుల పాత్రపై స్థానిక ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్‌హెచ్-42 వీకోట బైపాస్ రోడ్డు అలైన్మెంట్ మార్పులో జరిగిన అవకతవలపై గత కొంతకాలంగా మండలంలోని అఖిలపక్ష నేతలు వివిధ ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్నారు. పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డితో కలిసి శుక్రవారం మండల పరిధిలోని నెర్నిపల్లి వద్దకు చేరుకున్న జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్‌కు కూటమినేతలు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వీకోట బైపాస్ రోడ్డు అలైన్మెంట్‌పై ఆయనకు ఫిర్యాదు చేశారు. మొదట ఎనిమిది కిలోమీటర్ల మంజూరైన బైపాస్ రోడ్డును గత పాలకులు స్వప్రయోజనాల కోసం ఓఎంఎస్ ఇన్ఫ్రాతో కుమ్మక్కై లేని దూరాన్ని పెంచి ప్రాజెక్టు వ్యయాన్ని ఎక్కువ చేసి కర్ణాటక మీదుగా బైపాస్ రోడ్డు వెళ్లేలా అనుమతులు తెచ్చుకున్నారని ఆధారాలతో సహా ఆయనకు వివరించారు. వీకోటకు తూర్పు వైపున బైపాస్ రోడ్డు వేయడం వల్ల విల్లుపురం మంగళూరు హైవే కలవడంతో పాటు వివిధ గ్రామీణ మార్గాల నుంచి 9 రోడ్ల నుంచి వచ్చే వాహనాలు తగ్గి వీకోట టౌన్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుముఖం పడతాయన్నారు. అలా కాకుండా కర్ణాటక మీదుగా బైపాస్ రోడ్డు వేయడం వల్ల ట్రాఫిక్ తగ్గకపోగా అటువైపు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. తూర్పు వైపున బైపాస్ రోడ్డు వెళితే సుమారు 9 పంచాయతీలోని 100 గ్రామాలకు లబ్ధి చేకూరుతుందని వారికి వివరించారు. అలాగే కర్ణాటక మీదుగా వెళ్లే బైపాస్ రోడ్డు అలైన్మెంట్ను నెర్నిపల్లిగ్రామం మీదుగా తీసుకువెళ్లడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అసలు భూ సేకరణ పూర్తికాకుండా టెండర్ల ప్రక్రియ ఎలా పూర్తి చేస్తారంటూ ప్రజలు వారిని ప్రశ్నించారు. తూర్పు వైపున బైపాస్ రోడ్డు వెళ్లడం వల్ల భవిష్యత్తులో రామకుప్పంలో నెలకొల్పబడే విమానాశ్రయానికి వాహనాల రాకపోకలకు అనువుగా ఉంటుందన్నారు.

బైరెడ్డిపల్లిలో రైతులు, ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

గతంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు అప్పటి కేంద్ర మంత్రికి అలైన్మెంట్ మార్పు కోరుతూ లేఖ రాశారని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను బయటకు తీసి వీకోట ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఆయనను అభ్యర్థించారు. జవ్వనపల్లి ప్రమాదకరమలపుల్లో ప్రమాదాల భారినపడి చాలామంది ప్రాణాలు కోల్పోతున్న ఆ మలుపులను సరిచేయకుండా బైపాస్ రోడ్డును వేయడం ఏమిటని మరికొందరు ఆయనను ప్రశ్నించారు. వీకోట బైపాస్ రోడ్డు అలైన్మెంట్ విషయమై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రజల అభీష్టం మేరకు బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఎన్‌హెచ్ -42 రోడ్డును పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

బైరెడ్డిపల్లి: జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్, పలమనేరు శాసన సభ్యులు అమర్ నాథ్ రెడ్డితో కలిసి శుక్రవారం ఎన్ హెచ్-42 బైరెడ్డిపల్లి బైపాస్ రోడ్డును పరిశీలించారు. ఎన్‌హెచ్-42లో 2.35 కిలోమీటర్లు బైరెడ్డిపల్లి, 7.5 కిలోమీటర్లు వి.కోటలో బైపాస్ రోడ్డు ఉంది. నేషనల్ హైవే-42 లో ఏర్పాటు చేసే బైపాస్ రోడ్డు ఆంధ్రప్రదేశ్ నుండి కర్ణాటక రాష్ట్రంలోకి వెళుతుంది. ఈఅంశానికి సంబంధించి బైరెడ్డిపల్లి మండల కేంద్రంకు దగ్గరగా బైపాస్ రోడ్డు వెళ్లుతున్నదని, ఈ అలైన్మెంట్‌ను మార్చాలని రైతులు, ప్రజలు కలెక్టర్, ఎమ్మెల్యేకు విన్నవించారు. అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, ఎన్‌హెచ్ ఈఈ అబ్దుల్ సలాం, తహసీల్దార్ మాధవరాజు అధికారులు పాల్గొన్నారు.

'రాగానిపల్లి భూమి ప్రభుత్వ భూమి కాదు'

- 982 ఎకరాలు పక్కా ప్రైవేటు భూమి
- జమీందారులు ఇచ్చిన పట్టా భూమి
- పనికట్టుకొని కక్ష సాధిస్తుంది ప్రభుత్వం
- మీడియా తప్పుదారి పట్టిస్తుంది
- బినామీలు ఎవరు లేరు
- ఎలాంటి కుట్రలు లేవు

ప్రజాశక్తి- పుంగనూరు: రాగానే పల్లి సర్వేనెంబర్ 22 పూర్తి విస్తీర్ణం 982-48 ఎకరాల భూమి ప్రభుత్వ భూమి కాదని ఇది పక్కా ప్రైవేట్ భూమి అని, ప్రభుత్వమే రాద్ధాంతం చేస్తుందని, ఇది పూర్తి కక్ష సాధింపు అని మూడ మాజీ చైర్మన్ ఎన్.వెంకట్‌రెడ్డి యాదవ్ అన్నారు. పట్టణంలో ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో శుక్రవారం రాగానిపల్లి జమీందారులు మంజూరు చేసిన పట్టాభూమి వివరాలను వెల్లడించారు. కొన్ని పత్రికలు పుంకాలు పుంకాలు పనికట్టుకొని అసత్యాలతో ప్రజలు నమ్మించాలని రాస్తున్నారని ఆరోపించారు. 1907 సంవత్సరంకు ముందే ఈ భూమిని అప్పట్లో పుంగునూరు జమీందారు మహదేవరాయులు పట్టా 20గా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ 20 పట్టాకు పైమాసి నంబర్లు 25, 26, 27, 28 ఈ నెంబర్లు సర్వే సెటిల్మెంట్ తరువాత సర్వేనెంబర్ 22గా మారినది. జమీందారు మహదేవరాయలు కుమారుడు శంకర్‌రాయల పేరును 19-6-1958 రఫ్ పట్టా ఇవ్వడం జరిగిందని, రఫ్ పట్టా ఇచ్చిన తర్వాత ఎలాంటి అభ్యంతరాలు ప్రభుత్వం గానీ, ప్రైవేటు వ్యక్తుల ద్వారా గాని ఎలాంటి తెలపకపోవడంతో అసిస్టెంట్ సెటిల్మెంట్ ఆఫీసర్ పట్టాను కన్ఫామ్ చేయడం జరిగిందన్నారు. ఈ రిపోర్ట్ ఆధారంగా పట్టా నెంబర్ 300 శంకర్ రాయల పేరున పట్టా భూమిగా నిర్ధారించారని తెలిపారు. ఈ భూమిని నల్లబాల వెంకటస్వామి అతని కుటుంబ సభ్యులు కొంత భూమిని, మరికొంత భూమిని మాధవరెడ్డికి 1964లో విక్రయించారు. 1966లో రెడ్డప్పరెడ్డి కూడా ఎల్.మాధవ రెడ్డికి విక్రయించారు. తాము మాధవరెడ్డి కలసి ప్రభుత్వం కట్టవలసిన పన్ను కూడా 1969లో చెల్లించినట్లు చెప్పారు. తమ స్వాధీనంలో భూమి ఉన్నట్లు కూడా నెంబర్ 2 అడంగులను ప్రభుత్వం మంజూరు చేసినది చూపించారు. 1970 సంవత్సరంలో అప్పటి చిత్తూరు కలెక్టర్ భూమి పట్టాను రద్దు చేయాలని నెల్లూరు సెటిల్మెంట్ ఆఫీసర్‌కి ఉత్తరం రాయడం జరిగిందని, 1971 సంవత్సరంలో నెల్లూరు సెటిల్మెంట్ అధికారి ఇది సెటిల్మెంట్ భూమి అని చట్టప్రకారం చేసిందని 1958 సంవత్సరంలో శంకర రాయలు పేరిట పట్టా ఇచ్చామని దీన్ని రద్దు చేయుటకు అధికారం లేదని తేల్చి చెప్పడం జరిగిందన్నారు. 982 ఎకరాల భూమి మొత్తం పక్కా రికార్డుల ప్రకారం తమ వర్తిస్తుందని ఆయన చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కిందిస్థాయి అధికారుల నుండి జిల్లా కలెక్టర్ వరకు కుమ్మక్కయ్యారని పని కట్టుకొని వివిధ ఆరోపణలు చేస్తుందని ఇదంతా కక్ష సాధింపుల చర్యలో భాగమేనన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డికి తాము బినామీలని చెబుతూ పత్రికల్లో రాయడం మరింత బాధాకరమన్నారు. తమకు ఉన్న భూమిలో ఎవరికైనా బినామీ నిరూపిస్తే ప్రభుత్వం తీసుకునే ఎలాంటి చర్యలుకైనా తాము సిద్ధంగా ఉంటామన్నారు. రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తే బినామీలుగా ఉన్నారా లేక పక్క ప్రైవేటు భూమిఅని తెలుస్తుందన్నారు. ఈ భూమికి అప్పుడు సబ్ కలెక్టర్ గా పని చేసిన వెంకటేశ్వర్లు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. విలేకరుల సమావేశంలో నల్లబాల బుడ్డా రెడ్డి యాదవ్, చంద్రారెడ్డి యాదవ్,గోపి యాదవ్ పాల్గొన్నారు.

భూముల రికార్డులు చూపిస్తున్న మూడ మాజీ చైర్మన్ ఎన్. వెంకట్ రెడ్డి యాదవ్



సంక్షిప్త సమాచారం

ఎస్ఐ సుమన్ బాధ్యతలు

ఎస్ఐ సుమన్

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: ఎస్ఆర్ పురం ఎస్ఐగా సుమన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఆయన చిత్తూరు టు టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు. కాగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంత్రి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

ఎంపిడిఒగా ఎపిఆర్ కుమార్

ఎపిఆర్ కుమార్

ప్రజాశక్తి- శాంతిపురం: శాంతిపురం మండల ఎంపిడిఒగా ఎపిఆర్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వెదురుకుప్పం నుంచి ఇక్కడి బదిలీ అయ్యారు. కాగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం గ్రామాల్లో చేపడుతున్న గ్రామ సభలను పర్యవేక్షించారు.

వధూవరులకు ఎంపీపీ ఆశీర్వాదం

వివాహ వేడుకల్లో ఎంపీపీ

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి వైసీపీ వీరాభిమాని హరీష్‌కి స్థానిక హెచ్‌విఎన్ కళ్యాణ మండపంలో గురువారం వివాహ వేడుకలు జరిగాయి. వేడుకల్లో హాజరైన ఎంపీపీ మొగసాల రెడెప్ప వధూవరులను ఆశీర్వదించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు: తహశీల్దార్

మొగిలి ఘాట్ రోడ్డును పరిశీలిస్తున్న తహశీల్దార్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: రహదారుల్లో ప్రమాద నివారణకు చర్యలు చేపడతామని తహశీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని మొగిలి ఘాట్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగిలి ఘాట్ రోడ్డులో అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నివారణా చర్యల్లో భాగంగా వేగ నిరోధకాలు, సూచిక బోరుల ఏర్పాటు, ప్రమాదాలు అరికట్టేందుకు ఇంకా తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులకు నివేదించి తదుపరి చర్యలు చేపడతామని చెప్పారు. వాహనదారులు రోడ్డు నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఆయన వెంట సర్వేయర్ లావణ్య, విఆర్ఒలు హేమచంద్ర, ప్రకాష్ పాల్గొన్నారు.

ఫొటోలు అప్‌లోడ్ చేసే పర్యవేక్షణ నుంచి తప్పించాలి

- యుటిఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఉపాధ్యాయులకు బోధ నేతర కార్యక్రమాలలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో టాయిలెట్ ఫోటోలను ప్రతిరోజూ అప్లోడ్ చేసే పద్ధతికి స్వస్తి పలుకుతూ పర్యవేక్షణ బాధ్యతల నుంచి తప్పించాలని యుటిఎఫ్ నాయకులు శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం ఇటీవల ఆ ఉత్తర్వులు మంజూరు చేస్తూ ఉపశమనం కల్పించిందని పేర్కొన్నారు. ఇంతలో మళ్లీ ఆ బాధ్యతలను నూతనంగా ఎంపిక కాబడిన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, సభ్యులు ఫోటోలు తీయాలని నిర్ణయం చేసిందని తెలిపారు. ఇందులో తుది రిపోర్టును ప్రతిరోజు పాఠశాల ప్రదానోపాధ్యాయుడు ఆన్లైన్ ద్వారా నమోదు చేయడం కూడా బోధనేతర కార్యక్రమాల్లో భాగమైందని పేర్కొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌గా బాధ్యతల్లో వచ్చిన వారికి క్షేత్రస్థాయిలో మరుగుదొడ్ల ఫోటోలు తీయమని చెప్పడం ఉపాధ్యాయులకు కత్తి మీద సాము లాంటి సమస్య అని, కాబట్టి తక్షణమే ఈ రకమైన ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల బాధ్యతల నుంచి తప్పించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ, యుటిఎఫ్ చిత్తూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్ నాయుడు, ఎన్.మణిగండన్‌లు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

జ్ఞానం, సృజనాత్మకతకు అవధులు లేవు

కార్వేటినగరం: శాస్త్రవేత్తల విజయాలకు జై కొడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - కార్వేటినగరం: మానవుని జ్ఞానం, సృజనాత్మకతకు పరిమితులు లేవని డీఎం పురం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కేశవులు అన్నారు. శుక్రవారం భారత మొదటి అంతరిక్ష దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్‌ఎం మాట్లాడుతూ చంద్రునిపై నీటి అణువులను కనుగొనడంలో భారతదేశం యొక్క చంద్రయాన్-1 కీలక పాత్ర పోషించిందని, చంద్రయాన్-3 అనేది చంద్రుని ఉపరితలంపై సురక్షితమైన ల్యాండింగ్ అలాగే రోవింగ్లో ఎండ్ టూ ఎండ్ సామర్థ్యాని ప్రదర్శించడానికి చంద్రయాన్ టూకీ అనుసరించే మిషన్ అని వివరించారు. అంతరిక్ష పరిశోధనలో శాస్త్ర సాంకేతిక పాత్ర, భారత విజయాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన రాకెట్ వద్ద నుంచి ఇస్రో మరెన్నో విజయాలను సాధించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో డిల్లిబాబు, సరస్వతి, మాలతి, సుమతి, సుబ్రమణ్యంరెడ్డి, చిన్నయ్యశెట్టి, వెంకటరమణయ్య, తిరువులరాజు, రంజిత్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

'చంద్రయాన్-3'తో ప్రపంచ గుర్తింపు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: 'చంద్రయాన్ త్రి'తో ప్రపంచంలో గుర్తింపు సంపాదించామని మండలంలోని టేకుమంద జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అబ్దుల్ సుభాన్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఏపీజే కలాం సైన్స్ క్లబ్ ప్రతిపాదకులు షంషీర్ ఖాన్, విజయ్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టు 23వ తేదీ మన దేశం పంపిన చంద్రయాన్-3 సురక్షితంగా చంద్రునిపై దక్షిణ ధ్రువంలో దిగిన సందర్భంగా జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించారని తెలిపారు. చంద్రునిపై సురక్షితంగా అడుగుపెట్టిన దేశాలలో నాల్గవ దేశం భారత్ కావడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు. చంద్రయాన్-1,2,3ల విశేషాలు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు చంద్రయాన్-3 నమూనాను, జాతీయ జెండాతో ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమారి, వేణురెడ్డి దేవకీ, వెంకటస్వామి, జయప్రకాశ్, కేశవులు, వెంకటరమణ పాల్గొన్నారు.



బంగారుపాళ్యంలో

క్రైం కార్నర్

విద్యుత్ స్తంభాని ఢీకొన్న కారు

- తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: అతి వేగంగా దూసుకొచ్చిన ఓ కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జైంది. వివరాలు.. పలమనేరు టు కుప్పం జాతీయ రహదారిలోని బైరెడ్డిపల్లి నాలుగు రోడ్ల కూడలిలో శుక్రవారం వేకువ జామున ఓ కారు అతివేగంగా వచ్చి అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జైంది. విద్యుత్ స్తంభం రెండుగా విరిగి పడింది. వేకువజామున కావడంతో సమయానికి అక్కడ ప్రజలు లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పింది. విషయం తెలుసుకున్న విద్యుత్ ఏఈ హేమచంద్రుడు తన సిబ్బందితో కలిసి విద్యుత్ స్తంభానికి మరమ్మతులు చేపట్టారు.

కర్నాటక మద్యం పట్టివేత

ప్రజాశక్తి-గంగవరం: గాజుల వ్యాపారం ముసుగులో కర్నాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సిఐ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులకు వివరాలను వెల్లడించారు. మండలంలోని కీలపట్ల పంచాయతీ నెలసానిపల్లికి చెందిన బాబు(43) గాజుల వ్యాపారం చేసుకొంటూ జీవనం సాగించేవాడు. అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో నిషేధిత కర్నాటక మద్యంను తెచ్చి గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఆ మేరకు అతన్ని అడ్డుకొని గాజుల బ్యాగును పరిశీలించగా 432ఒరిజినల్ ఛాయిస్ మద్యం బాటిళ్లను గుర్తించామన్నారు. మద్యం, అతని బైక్‌ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని సిఐ వివరించారు.

కుప్పం మహిళకు మలేషియాలో ప్రమాదం

ప్రజాశక్తి - కుప్పం టౌన్: పట్టణంలోని ఆరవ వార్డు అనిమిగానిపల్లికి చెందిన విజయలక్ష్మి మలేషియాలో ప్రమాదానికి గురైనట్టు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న టిడిపి కుప్పం ఇన్‌ఛార్జ్ పిఎస్ మునిరత్నం, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మలేషియా రాజధాని కౌలాలంపూర్లో విజయలక్ష్మి రోడ్డుపై నడుస్తుండగా హఠాత్తుగా రోడ్డు కృంగి, ఊబిలో పడిపోయినట్టు బాధిత కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిందన్నారు. బాధ్యత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగిస్తూ, ఘటనకు సంబంధించి ప్రభుత్వం తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని టిడిపి నాయకులు హామీ ఇచ్చారు.

ఆంధ్రకేసరి ఆశయాలను కొనసాగిద్దాం

చిత్తూరులో

కుప్పంలో

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నిరుపేద కుటుంబంలో పుట్టి, ఆంగ్లేయులకు ఎదురొడ్డి పోరాటాలు సాగించి, భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రంనకు తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు అందించిన సేవలు మరువలేనివని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య అన్నారు. శుక్రవారం టంగుటూరి జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం డిఆర్ఒ మాట్లాడుతూ ప్రకాశం పంతులు జీవితం అనుసరనీయం అన్నారు. ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ బాషా, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: నిస్వార్ధ జీవితాన్ని గడిపిన వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులని పివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వందన త్రిపాఠి అన్నారు. శుక్రవారం కళాశాలలో ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మురళి అధ్యాపకులు హసీనా, చంద్రమోహన్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాల(అటానమస్) చరిత్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంత్యోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఏ వింగ్ ఇన్‌ఛార్జి గోపీనాయక్, చరిత్ర అధ్యాపకులు రెడ్డి బాషా, ఆర్థికశాస్త్ర అధ్యాపకులు కోటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించిప్రసంగించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

కుప్పం టౌన్: ద్రావిడ విశ్వవిద్యాలయంలో శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను విద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య దొరస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. అనంతరం విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ఆరవ యూనిట్ అధికారి హరికృష్ణ ఆధ్వర్యంలో బాలుర వసతి గృహ ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-శాంతిపురం: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ప్రసాద్‌లు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. చిత్తూరు నుంచి అపోలో హాస్పిటల్ వైద్యులు కంటి పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరామర్శ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లంలో టికెఎం పురం మాజీ సర్పంచ్ లత భర్త ఆనంద్‌రెడ్డిని మాజీ డిప్యూటి సిఎం నారాయణస్వామి శుక్రవారం పరామర్శించారు. స్థానిక నాయకులతో కలిసి ఆనంద్‌రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఆనంద్‌రెడ్డికి ఇటీవల పంట పొలంలో పనిచేస్తుండగా కాలికి గాయమైంది.

నియామకం

ప్రజాశక్తి-కుప్పం టౌన్: ద్రావిడ విశ్వవిద్యాలయం న్యాయ విభాగ సలహాదారుగా కుప్పం పట్టణానికి చెందిన అమర్నాథ్ శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ న్యాయ విభాగ సలహాదారుగా విశ్వవిద్యా లయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అలాగే తనను నమ్మి తనకు బాధ్యతలు అప్పగించిన ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ దొరస్వామి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కిరణ్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కేటుగాళ్ల మాయలో పడి మోసపోకండి

- ఆరోగ్య సమస్యలపై పూజలు చేస్తామంటే నమ్మకండి
- అలాంటి వారు కనిపిస్తే పోలీసులకు చెప్పండి
- ఎస్పి మణికంఠ చందోలు

ఎస్పి మణికంఠ చందోలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఒంటరిగా ఉన్న ఇళ్లనే టార్గెట్‌గా చేసుకొని కేటుగాళ్ల ఆరోగ్య సమస్యలకు పూజలతో నయం చేస్తామంటూ మాయమాటలు చెప్పి మోసగిస్తారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి మణికంఠ చందోలు శుక్రవారం ఓ ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. అటువంటి వారు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల్లో మూఢనమ్మకాల ప్రభావం వల్ల అటువంటి కేటుగాళ్ళు చలామనీ అవుతున్నారని, ప్రజలు అటువంటి వారిని నమ్మిమోసపోవద్దని సూచించారు. ఈ నెల 21న ఐరాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇలాంటి ఒక సంఘటన గురించి వివరిస్తూ.. ఒంటరిగా ఉంటున్న ఒక మహిళను లక్ష్యంగా చేసుకొని ముందుగా ఒక మహిళ ఆ ఊరంతా తిరిగి ఒంటరిగా ఉన్న వారి ఇళ్ళకు వెళ్లి మీకు ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయ అని తెలుసుకొని ఆరోగ్యం తొందరగా బాగావ్వాలంటే తెల్ల దుస్తులు వేసుకొని ఇద్దరు వ్యక్తులు వస్తారని వారు మాత్రమే మీ సమస్యను బాగుపరచగలరని చెప్పి వెళ్ళిపోతారు. ఒక రెండు రోజుల తరువాత ఇద్దరు మగ వ్యక్తులు ఆమె ఇంటికి వెళ్లి ఇలా మీకున్న ఆరోగ్య సమస్యలను బాగుచేస్తామని అందుకు గాను ఒక పూజ చేయాలని తెలిపి, ఆ పూజలో భాగంగా మీరు ధరించిన బంగారు నగలను ఒక డబ్బాలో పెట్టి పూజలో ఉంచాలని తెలిపి పూజలు మొదలుపెట్టి మీరు కళ్ళు మూసుకొని దేవుడిని స్మరించాలని నమ్మబలికి పూజలో ఉంచిన నగలను అపహరించుకొని వెళ్ళిపోయారు. ఇలా ఆ మహిళా వారి చేతిలో మోసపోయి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమస్యకు సమాధానంగా, మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలు ఇలాంటి మోసాలకు గురికావద్దని, నిజమైన ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించడం, ఆరోగ్య సలహాలు తీసుకోవడం అనేది సరైన మార్గమని తెలిపారు. ఇలాంటి వారు ఎవరైనా పరిసరాల్లో సంచరించినట్లు అనుమానం ఉంటే వెంటనే పోలీస్ డయల్ 100/112కు, చిత్తూరు జిల్లా పోలీస్ వాట్స్ యాప్ నెంబర్ 9440900005కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

హత్యాచార ఘటనను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

కొవ్వొత్తులతో ర్యాలీ చేపడుతున్న అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-శాంతిపురం: కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ శాంతిపురం మండల కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ కార్యకర్తలు, యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ ర్యాలీ నిర్వహించారు. బస్టాండు సర్కిల్‌లో మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చట్టం విధించే ఆ శిక్ష ఇలాంటి దారుణాలకు పాల్పడడానికి ప్రయత్నం చేసే వారికి ఒక గుణపాఠంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీఆర్‌వోని సస్పెండ్ చేయాలని ధర్నా

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు రూరల్ మండలం పెగరగుంట రెవెన్యూలో పనిచేస్తున్న విఆర్ఒ గోవిందు దళితుల భూమిని అగ్రకుల పెత్తందారులకు అడ్డదారుల్లో ఆన్లైన్లో నమోదు చేసినందుకు సస్పెండ్ చేయాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం పలమనేరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డివి మునిరత్నం, పార్థసారథి, మణిలు మాట్లాడుతూ పెంగరగుంట పంచాయతీకి చెందిన జంగాలపల్లి గ్రామంలో దళిత దేవేంద్రకు చెందిన సర్వేనెంబర్ 439/1లో ఎ1. 88సెంట్లు భూమి పూర్వీకుల నుంచి సంక్రమించడంతో సదరు భూమిని దేవేంద్ర, మురగయ్యలు ఇద్దరూ సమానంగా పంచుకున్నారు. వీరికి సంబంధికులు కానీ అగ్రకులస్తులైన చక్రపాణి, నీలమ్మలకు నిమ్న జాతి కండిషన్ భూమి ఆన్లైన్లో నమోదు చేయడం దుర్మార్గమన్నారు. తనకు అన్యాయం జరగాలని దళితుడైన దేవేంద్ర కార్యాలయాలు చుట్టూ తిరిగిన ఫలితం లేక బాధితుడు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాల్సిన అధికారులే తప్పుడు దారుల్లో కంచె చేను మేసినట్లుగా అగ్రకులస్తులకు సపోర్టు చేయడంతో వీధి లేక ఆఖరుకు న్యాయ పోరాటానికి దిగాల్సి వచ్చిందన్నారు. 94సెంట్లు దేవేంద్ర భాగానికి రావలసి ఉండగా 50 సెంట్లు ఆన్లైన్లో చూపించి మిగిలిన 20సెంట్లు అగ్రకులస్తుడైన చక్రపాణికి, బాగా రీత్యా అని, మరల అదే చక్రపానికి 20సెంట్లు కొనుగోలని, చక్రపాణి తల్లి అయిన నీలమ్మపై 44చెట్లు, మొత్తం విస్తీర్ణంలో 40 సెంట్లు అదనంగా చూపించి ఆన్లైన్ చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. రెవిన్యూ అధికారులు చేసిన దుర్మార్గాలకు దళిత కుటుంబంపై పోలీసులు అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేశారని విమర్శించారు. గుర్రం సుబ్రహ్మణ్యం, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

నా తప్పు ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేస్తా: వీఆర్వో

పలమనేరు రూరల్ మండలం పెంగరగుంట వీఆర్వో గోవిందయ్య మీడియాతో మాట్లాడారు. పెంగరగుంట భూ విషయంగా శుక్రవారం మానవ హక్కుల సంఘ నాయకులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా విషయంగా వీఆర్‌వో మాట్లాడారు. తనపై చేసిన ఆరోపణలు ఏ మాత్రం నిజం కాదని ఒక వేళ ఆరోపణలను నిరూపిస్తే తన ఉద్యోగానికి రాజీనామా చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

- ఎంపిపి అనిత

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి అనిత

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపేట వేస్తామని ఎంపిపి అనిత అన్నారు. శుక్రవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి అనిత అధ్యక్షతన జరిగింది. పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను చర్చించారు. వెజ్జుపల్లి సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ లైన్లు ఏర్పాటుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిందుమాలతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని సౌకార్యలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. పశువైద్యాధికారి నాగాంజనేయులు మాట్లాడుతూ పశు పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధులకు సంబంధించి ముందస్తుగా వేయించాల్సిన టీకాలు, బీమా వంటివి వివరించారు. ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ రాఘవేంద్ర రాజు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చి పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం సమావేశానికి హాజరు కాని అధికారులపై ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అధికారులపై తక్షణ చర్యలకు కలెక్టర్‌కు నివేదించాలని జెడ్పిటిసి లక్ష్మీప్రియ, పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, వైస్ ఎంపిపి హరిబాబు, బేబి, ఎఎస్‌డబ్యూవో షకీలా, ఎపిఒ శ్రీనివాసులు, ఎంఇఒ ఆంజనేయులు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

ప్రజాశక్తి-సదుం: పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసిరగా వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ సుబ్రమణ్యం తెలిపారు. శుక్రవారం గ్రామాల్లో సిబ్బంది పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ తప్పనిసరిగా పాడిరైతులకు పశువులకు ఈ టీకాలను వేయించాలని సూచించారు. ఈ టీకాల కారణంగా పాల దిగుబడి తగ్గుతుందనే అపోహలు వీడాలన్నారు. ఇప్పటికే మండలంలో రెండు వేలకు పైగా పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడించారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

ప్రజాశక్తి-సోమల: శ్రావణమాసం శుక్రవారం మహిళలకు అత్యంత ప్రీతికరమైన వారం గత శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేయని వారు శ్రావణమాసంలో వచ్చే మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేసుకోవడం జరుగుతూ ఉంది. ఈ క్రమంలో మండలంలోని పలు ఇండ్లలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి వరలక్ష్మీ వ్రతం జరుపుకున్నారు.

In The Court of The Prl. District Judge, Ananthapuramu
G.W.O.P. No:07/2024
(In the Matter of Custody of Chaidren by Name Siriyala Zoya Azeen for the Petitioner)
Between:
Siriyala Afroz S/o S.Vali Saheb Privete Employee, R/of D.No:23/525, Sai Nagar, Dharmavaram Town ...Petitioner
And
Dudekula Afreen W/o Siriyala Afroz D/o D.Dasthagiri, Doctor, R/of D.No:204, Street No:200, Lakshminagar Colony, Vivekananda Nagar, Chittoor ...Respondant

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై నెంబరు కేసులో మైనరు అయిన Siriyala Zoya Azeenకు మంచి సంరక్షణ మంచి భవిష్యత్తు కొరకు తనయొక్క సంరక్షణలోనికి కోరుతూ పై కోర్టునందు Siriyala Afroz పిటీషనరు దావా దాఖలు చేసియున్నారు. సదరి కేసులో ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలున్న యెడల స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ 29/08/2024వ తేదిన ఉదయం 10:30 గం॥లకు హాజరై తెలుపుకొనవచ్చును. లేని యెడల పై కోర్టు వారు అర్జీ దారుని పరముగా తీర్మానించెదరని తెల్పడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఆలూరు రాఘువేంద్ర, అడ్వకేట్,
అనంతపురం, సెల్:9440181500

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE,
CITY CIVIL COURTS, AT: HYDERABAD.
I.A.NO. 742 IN OF 2023
IN
O.S.NO. 3042 OF 2022
BETWEEN:
STATE BANK OF INDIA ...PETITIONER/ PLAINTIFF
AND
R.ANIL KUMAR @ RANGANADHAM ANIL KUMAR And Another ...RESPONDENTS/ DEFENDANTS
To,
R.GEETHA,
W/o. R.Anil Kumar @ Ranganadham Anil Kumar Aged Major, Occ: Not Known to Plaintiff, R/o. 15-895, Vinayakapuram, Chittor District, Andhra Pradesh-517001

NOTICE

Please take notice that the Petitioner/ Plaintiff had filed the above I.A.No.742 of 2023 seeking to SET-A-SIDE the abatement in bringing the legal heirs of deceased Defendant No.1 R.ANIL KUMAR @ RANGANADHAM ANIL KUMAR unto to the record in the above Suit. The Hon'ble Court had posted the above suit on 28.08.2024 for your appearance.
Hence make it convenient to appear before the Hon'ble Court on 28.08.2024 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE.

[BY ORDER OF THE COURT]

VEERA SHIVA KUMAR
ADVOCATE
Off: # Flat No.104, 1st Floor, Agarwal Towers,H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013,
Mob No: 9154450333

IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE,
CITY CIVIL COURTS, AT: HYDERABAD.
I.A.NO. 743 OF 2023
IN
O.S.NO. 3042 OF 2022
BETWEEN:
STATE BANK OF INDIA ...PETITIONER/ PLAINTIFF
AND
R.ANIL KUMAR @ RANGANADHAM ANIL KUMAR And Another ...RESPONDENTS/ DEFENDANTS
To,
R.GEETHA,
W/o. R.Anil Kumar @ Ranganadham Anil Kumar Aged Major, Occ: Not Known to Plaintiff, R/o. 15-895, Vinayakapuram, Chittor District, Andhra Pradesh-517001

NOTICE

Please take notice that the Petitioner/ Plaintiff had filed the above I.A. No.743 of 2023 seeking to bring you on record as Defendant No.2 in the above suit being the legal heir of deceased Respondent No.1/Defendant R.Anil Kumar @ Ranganadham Anil Kumar. The Hon'bie Court had posted the above suit on 28.08.2024 for your appearance.
Hence make it convenient to appear before the Hon'ble Court on 28.08.2024 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE.

[BY ORDER OF THE COURT]

VEERA SHIVA KUMAR
ADVOCATE
Off: # Flat No.104, 1st Floor, Agarwal Towers,H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013,